రూ.25కోట్ల వ్యయంతో క్రీడామైదానాలు

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

స్థలాన్ని పరిశీలిస్తున్న సాట్ చైర్మన్, కలెక్టర్

వనపర్తి టౌన్, నవంబర్ 8 : వనపర్తి జిల్లాలో దాదాపు రూ.25కోట్ల వ్యయంతో క్రీడా మైదానాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు చేస్తున్నట్లు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఆదర్శ్‌సురభితో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని, మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద కొత్తగా హాకీ స్టేడియం ఏర్పాటుకు స్థల పరిశీలన, పెద్దగూడెం గ్రామ పరిధిలోని క్రీడాప్రాంగణం, గ్రామం పక్కన ఉన్న మరో మూడెకరాల ఖాళీ స్థలాలను పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. పట్టణం మధ్యలో ఉన్న ఈ ఖాళీ స్థలంలో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్‌తోపాటు అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు డీపీఆర్ సిద్ధం చేయాలని స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్‌కు సూచించారు. అవసరం అయితే పక్కనే ఒక సమీకృత ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఏ మేరకు అవకాశాలు ఉన్నాయో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇండోర్ స్టేడియంలో కొనసాగుతున్న ఉమ్మడి జిల్లా స్థాయి చెస్ ఎంపిక పోటీలను తిలకించారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రానున్న కాలంలో దేశంలో ఒలింపిక్ క్రీడల నిర్వహణకు వనపర్తి జిల్లాలోని క్రీడా మైదానాలు ఉపయోగపడే విధంగా, జిల్లాలోని క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు క్రీడా మైదానాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. మర్రికుంట వద్ద స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు మరింత స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్, టెక్నికల్ డైరెక్టర్ చంద్రారెడ్డి, కార్యనిర్వహక ఇంజినీర్‌అశోక్, పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వహక ఇంజినీర్ మల్లయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి, పీఈటీ సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఈవీఎం గోదాములు పరిరక్షించాలి

వనపర్తి టౌన్, నవంబర్ 8 : జిల్లాలోని ఈవీఎం గోదాముల పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈవీఎం గోదాముల నెలవారీ తనిఖీలో భాగంగా శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. నిరంతర నిఘా కోసం ఎంతమంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు అడిగి రిజిస్టర్‌ను పరిశీలించారు. గోదాముకు నిరంతరం 1+3 పోలీస్ భద్రత కల్పించడం జరుగుతుందని పోలీస్ సిబ్బంది తెలియజేశారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని ఆర్డీవోను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి ఇతర సిబ్బంది ఉన్నారు.

సీసీఈ పద్ధతిలో బోధన సాగాలి : డీఈవో

వనపర్తి టౌన్, నవంబర్ 8 : జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా ప్రతి పాఠశాలలో సీసీఈ(నిరంతర సమగ్ర ముల్యాంఖన) పద్ధతిలో పాఠ్య బోధన సాగేలా చూడాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ గెజిటెడ్ హెచ్ఎంల సంఘం ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలంటే భయం లేకుండా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని కోరారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల విశ్రాంత ఉపన్యాసకులు సి.రమేశ్ ఉపాధ్యాయుల సర్వీస్‌రూల్స్, సీసీఈ విద్యా విధానంపై వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ హెచ్ఎం సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారులు మద్దిలేటి, శ్రీనివాస్‌గౌడ్, శంకరయ్య, రాష్ట్ర నాయకుడు గణేశ్‌కుమార్, మంజులత, కేజీబీవీ , మోడల్ స్కూల్ హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

ఉత్తమ ఫలితాలు సాధించాలి

గద్వాలటౌన్, నవంబర్ 8 : పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రభుత్వ పరీక్షల విభాగ అధిపతి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేకాధికారులకు పదో తరగతి ముందస్తు ప్రణాళికపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయ అధికారి ఏస్తేరురాణి, నరేశ్, అశోక్‌కుమార్, నరసింహ, శివప్రసాద్ ఉన్నారు.

GENERAL PUBLIC NOTICE

It is informed to general public is that, My clients, Krishnasagar Reddy&Venkateshwar Reddy both sons of late, Venugopal Reddy, R/o H.NO.3-1-4 9, Kistareddy Banglaw, Jogulamba Gadwal town are owners and possessors of, Ac.00-25.33gts in SY.No.2,Ac.00-37.66gts in SY.No.7 & Ac.1-09gts in SY.NO.8, situated at Jogulamba Gadwal town, succeeded from their father through proceedings.H/5160/98, issued by the Tahasildar, which, acquired by their father through decree in partition suit against fathers of Venkata Krishna Reddy Reddy, C.S.Krishna chaitanya P.Krishnakumari, Swarnakumari all R/o 3-1-50 Kista Reddy Bangla.Jogulamba Gadwal town, on which father of my clients, became owner and posse ssor of 1/3rdshare in SY.No.2,788, such as, Ac.00-25.33gts out of Ac.01-36gts in SY. NO 2,Ac.00-37.66 gts out of 02-33gts in SY No.7&Ac.01-09gts out of Ac.03-08gts in SY.NO.8, situated at Gadwal tow,on which accorded mutation and issued pattadar pass books and title deeds by the Tahasildar, through decree vide, OS.NO.52/1953, father of Venkata Krishna Reddy, Prakash Reddy, C.S.Krishna chaitanya P.Krishna kumari, Swarnakumari, alienated their share to father of my clients which claimed in partition suit, on which father of my clients possessed which proved through records maintained by the Tahasil- dar, on which applied for issue of pattedar pass books and title deeds of such purchased land, office of Tahasildar,conducted enquiry by recorded statements of adjacent owners that father of my clients is in possession by purchased from father of above named parties and concluded that he is entitled to record his name as owner and entitled to issue pattedar pass books and title deeds, while stood thus father of my clients died intestate leaving behind them including lands stated (supra), on which my clients got succeeded and continued their possession, in which, Venkata Krishna Reddy, Prakash Reddy C.S.Krishna haitanya, P. Krishnakumari, Swarnakumari, have no rights behind back of my clients.

My clients stated that, they lodged petition, dt, 4.9.2020, for issue of proceedings,dt, 3.6.2020 in file. No.MUT/02/03/00412/2020, but dodged the same, on coming to know acts of Tahasildar, with collusion of above named persons, my clients questioned but neither issued such proceedings nor rectify the mistake that went on years together, on coming to know such delay tack-ticks, brought to the notice of the Dist Collector, but neither initiated any proceedings nor consider application of my clients, which is lying in office, on which my clients being owners and possessors of such land suffered a lot and faced law and order problems.

My clients stated that, while rounded around the office of the Tahasildar, came to know that Venkata Krishna Reddy, Prakash Reddy, C.S.Krishna chaitanya, P.Krishnakumari, Swarnakumari, being strangers to the land of my clients, transferred to Boya Srinivasulu and Shivakumar without any rights but the Tahasildar, knowingly consider the same without knowing previous records and got mutated by registration in the place of my clients without verification of physical possession, which is not binding on my clients, on which Boya Srinivasulu and shivakumar have no rights on lands of my clients.

My clients stated that they lodged application to Tahasildar to issue new pass book-cum-title deed of land which got succeeded from their father, Ac.00-25.33gts in SY.No.2, Ac.00-37.66 gts in SY.No.7 & Ac.01-09gts in SY.No.8, situated at Jogulamba Gadwal, in addition to land which purchased from father of Venkata Krishna Reddy, Prakash Reddy, Reddy, C.S.Krishna chaitanya, P.Krishnakumari Swarna- kumari, being strangers to the land of my clients, transferred to Boya Sriniva sulu and Shivakumar without any rights, but the Tahasildar, neither initiated any proceedings nor issued to my client as prayed for which goes to miscarriage of justice, on which the Dist.Collector is having ample power to direct to The Tahasildar, to consider the request of my clients by rectification of wrong entries, but no action has been taken, on which being owners and possessors of such land, my clients facing hardship.

Hence, I hereby informed to general public is that, not to enter any sale transaction to Venkata Krishna Reddy, Prakash Reddy, C.S.Krishna chaitanya, P.Krishnakumari, Swarnakumari over the lands Ac.00-25.33gts in SY.No.2,Ac.00-37.66gts in SY.No.7&Ac.1-09gts in SY.No.8, situated at Jogulamba Gadwal town and violated will not get any title and also face Criminal action initiated by my clients through court of law.

Date:08-11-2024
Place: Mahabubnagar

NEELI NARSAPPA
Advocate
Mahabubnagar.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★నిరుద్యోగ యువతి, యువకులకు జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం (పార్ట్ టైం/ఫుల్ టైం) కలదు. ఆసక్తి గల వారు వెంటనే సంప్ర॥సెల్: 6281742143

NTK-335017

WANTED HELPERS

★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు ''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.

NT-335863_All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

లిస్టింగ్ పనులు పూర్తి చేయాలి

- జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్
- సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన

గద్వాల, నవంబర్ 8 : జిల్లాలో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి లిస్టింగ్ పనులు నేటితో పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ స్టిక్కర్ వేసారా లేదా అని పరిశీలించారు. ఇంకా ఎన్ని ఇండ్లు మిగిలి ఉన్నాయని మున్సిపల్ మేనేజర్‌ను కలెక్టర్ ప్రశ్నించగా మేనేజర్ మ్యాప్ ద్వారా పూర్తి వివరాలను కలెక్టర్‌కు వివరించారు. పూర్తి కాని వార్డులన్నీ ఈ రోజు పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేకు అవసరమైన ఫారాలు ఇతర సామగ్రి, సందేహాలు తదితర అంశాలపై మరోసారి ఎన్యుమరేటర్లకు కలెక్టర్ స్పష్టంగా వివరించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, తాసీల్దార్ మల్లికార్జున, మేనేజర్ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గద్వాలలో ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

బాలలకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలి

గద్వాల, నవంబర్ 8 : బాలలకు చదువుకునేందుకు సేచ్ఛాయుత వాతావరణం కల్పించడం సామాజిక బాధ్యత అని కలెక్టర్ సంతోష్ అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడీవోసీ కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణకు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా కలెక్టర్ సంతోష్ సంతకం చేసి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారికి మంచి విద్యను అందించడం మన బాధ్యత అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం సమాజంలో ఉండే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావుతోపాటు అధికారులు కాంతమ్మ, సుధారాణి, మహేశ్, రమేశ్‌బాబు, సరోజ, ప్రియాంక, ఆనంద్, నర్సింహ, హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు విద్యార్థి ఎంపిక

వనపర్తి టౌన్, నవంబర్ 8 : ఇటీవల సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్-17 హాకీ పోటీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా హాకీ జట్టు మంచి ప్రదర్శన చేసి 3వ స్థానం సాధించిందని పీడీ కుమార్ తెలిపారు. ఉమ్మడి జిల్లా జట్టులో వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆర్.అనిల్‌కుమార్ అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. త్వరలో హర్యానాలోని రోహతక్‌లో జరుగబో యే రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో విద్యార్థి పాల్గొంటారని చెప్పారు. శుక్రవారం విద్యార్థిని హెచ్ఎం తారాబాయి, పీడీలు కుమార్, శ్రీనివాస్‌రెడ్డిలు అభినందించారు.

వెంకన్నకు బీఆర్ఎస్ నేత పూజలు

కేటీదొడ్డి, నవంబర్ 8 : మండలంలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంట లక్ష్మీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతునాయుడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ రైతులు, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు శ్రీరాములు, శేఖర్, నాయుడు, తిరుమలేశ్, ముని, రాజు, రాము, పరశురాముడు, తిమ్మప్ప గౌడ్, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటిని విడుదల చేయాలి

పాన్‌గల్, నవంబర్ 8 : మండలంలోని కేతపల్లిలో భీమా డీ - 24 కాల్వకు నీళ్లు రాక చేతికొచ్చిన పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని, సంబంధిత అధికారులు స్పందించి సాగునీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా నాయకులు కళావతమ్మ, శ్రీరాంలు శుక్రవారం ప్రకటనలో కోరారు. గత ఆరు రోజులుగా కాల్వల్లో నీరు రాకపోవడంతో పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. అధికారులు వెంటనే నీటిని అందించేలా చూడాలని లేదంటే ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

తాసీలార్‌పై కేసు తగదు

వడ్డేపల్లి, నవంబర్ 8 : ఇటిక్యాల తాసీల్దార్‌పై కేసునమోదు చేయడం సరికాదని దండోరా జాతీయ కార్యదర్శి భీమన్న శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కేసును ఎత్తివేయాలని, ఎస్సీ స్పందించాలని లేని పక్షంలో డీజీపీని, హెచ్ఆర్‌సీని సంప్రదిస్తామని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు కౌంటర్ కేసులు పెడుతూ ఆ కేసులను నీరుగార్చేందుకు పాల్పడుతున్నారన్నారు.

రహదారి పనులు పూర్తి చేయాలి

వడ్డేపల్లి, నవంబర్ 8 : అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలని గ్రామస్తులు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. జులేకల్ స్టేజి నుంచి కొంకల వరకు కంకరవేసి తారు వేయకపోవడం వల్ల ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రవిచందర్, వెంకట్రాముడు, నాగరాజు, బండిశ్రీను, సుల్తాన్, రఘు, పెద్దరాముడులు తెలిపారు.

ఖిల్లాలో పాము పట్టివేత

ఖిల్లాఘణపురం, నవంబర్ 8 : మండల కేంద్రంలోని ఓ ఇంట్లో పాము దూరడంతో వెంటనే పాములు పట్టే వెంకటేశ్‌కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న వెంకటేశ్ పామును చాకచక్యంగా పట్టి బంధించాడు. అనంతరం పామును అటవీ ప్రాంతంలో వదిలేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కుటుంబ సర్వే పరిశీలన

అయిజ, నవంబర్ 8 : సమగ్ర కుటుంబసర్వేను ఇంటింటా నిర్వహించాలని ఎంపీడీవోలు ఎన్యుమరేటర్లను ఆదేశించారు. శుక్రవారం అయిజ, అలంపూర్, ఉండవెల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో, అయిజ, అలంపూర్ మున్సిపాలిటీల్లో చేపట్టిన ఇంటింటి సర్వేను ఎంపీడీవోలు, కమిషనర్లు, మేనేజర్లు పరిశీలించారు.

ఇండోర్ స్టేడియాన్ని అభివృద్ధి చేయాలి

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 8 : ఇండోర్ స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని సాట్ చైర్మన్ శివసేనారెడ్డికి ఎర్రవల్లి మాజీ సర్పంచ్ రవి శుక్రవారం వనపర్తిలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రూ.2.5 కోట్లతో ప్రారంభించిన స్టేడియం శిథిలావస్థలో ఉందని దానిని అభివృద్ధి చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వెంకటేశ్, రాము, వేముల శ్యాం, సుందర్‌రావు తదితరులు ఉన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

రేవల్లి, నవంబర్ 8 : మండలంలోని ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నది. కొందరు అక్రమార్కులు మట్టిని సేకరించి కేఎల్ఐ కాల్వలు, వ్యవసాయ బోర్ల వద్ద కృత్రిమంగా ఇసుకను తయారు చేసి మూడు పవ్వులు, ఆరుకాయలుగా తమ వ్యాపారాన్ని చేసుకుంటున్నారు. మండలంలోని కేశంపేట, కోడేర్, నాగులపల్లి, బండరావిపాకులలో నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మదనాపురం, నవంబర్ 8 : కొత్తకోట మండలంలోని వడ్డెవాట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భాగ్యమ్మానాగన్న కుమారుడు రవికుమార్ ఇటీవలే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేశ్, కొత్తకోట మాజీ సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, నర్సింహారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రవికుమార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆల

ఘనంగా సహస్రార్జున జయంతి

గట్టు సహస్రార్జున జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

గట్టు, నవంబర్ 8 : మండల కేంద్రం గట్టులోని అంబాభవానీ ఆలయంలో సహస్రార్జున జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌కే సమాజ్ సభ్యులు సహస్రార్జున మహరాజ్ చరిత్రను వివరించారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌కే సమాజ్ మండల అధ్యక్షుడు కేపీ అంబూసా, ఈరన్న, శ్రీను, లక్ష్మణ్, చంద్రమోహన్, అంబదాస్, సురేశ్, శివుడు, చందు, వినోద్, రాము తదితరులు పాల్గొన్నారు.

కార్యవీర్యార్జుని జయంతి

వడ్డేపల్లి, నవంబర్ 8 : సోమవంశ సహస్ర అర్జునక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో శాంతినగర్ పట్టణంలో శుక్రవారం సోమవంశ సంఘం సభ్యులు కార్యవీర్యార్జుని జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధుల్లో ఆయన చిత్రపటంతో ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో నర్సప్ప, నాగేశ్వర్‌రావు, నాగప్ప, నర్సింగ్‌రావు, హరినాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ టు శ్రీశైలం సైకిల్ యాత్ర

అయిజ, నవంబర్ 8 : దక్షిణకాశీగా ప్రసిద్ధి గాంచిన అలంపూర్ పుణ్యక్షేత్రం నుంచి శ్రీశైలానికి సైకిల్ యాత్రగా యువకులు బయలుదేరారు. కార్తీక మాసం పురస్కరించుకుని పట్టణంలోని 100మంది యువకులు ప్రతి ఏటా సైకిల్‌యాత్ర చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం 5 గంటలకు అలంపూర్‌ని జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకున్న యువకుల సైకిల్ యాత్రను నర్సప్ప, సుంకన్నల జ్ఞాపకార్థం స్మరించుకొని శ్రీశైలలానికి బయలుదేరారు. సైకిల్‌యాత్ర చేపట్టిన యువకులకు దాతలు అన్నదానం చేస్తున్నారు. సైకిల్ లక్కీ డ్రాలో గెలుపొందిన సింగవరం సాయినాథ్ సైతం యువకులకు ఆర్థిక సహకారం అందించనున్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, శ్రీను, భూపాల్, బీచుపల్లి, సుధాకర్, అంజి, రవి పాల్గొన్నారు.

శ్రీశైలానికి సైకిళ్లపై బయలుదేరుతున్న యువకులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మురళీధర్‌రెడ్డి

గోపాల్‌పేట, నవంబర్ 8 : మండల కేంద్రంతోపాటు బుద్దారం, పొల్కెపహాడ్, చెన్నూరు గ్రామాల్లో శుక్రవారం సింగిల్‌విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ రఘుయాదవ్, డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ హర్యానాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. క్వింటాకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, బీ గ్రేడ్ ధాన్యం రూ.2300 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు, సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్‌చైర్మన్ గువ్వల రాములుతోపాటు వివిధ పార్టీల నాయకులు రైతులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగొద్దు

పెద్దమందడి, నవంబర్ 8 : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జగత్‌పల్లి, మణిగిల్ల, అల్వాల, చిన్నమందడి, దొడగుంటపల్లి, జంగమాయిపల్లి, వీరాయిపల్లి, మంగంపల్లి , వెల్టూరు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంటను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసేందుకు గ్రామాల్లో ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రఘుప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

ఖిల్లాఘణపురం, నవంబర్ 8 : కొనుగోలు కేంద్రానికి తీసుకుని వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పీఏసీసీఎస్ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట వెంకట్‌రావు, క్యామ రాజు, రాములు, రవి తదితరులు ఉన్నారు.

రేవల్లి వద్ద విక్రయానికి సిద్ధంగా ఉన్న దుంగలు

పచ్చదనంపై పట్టింపేదీ?

రేవల్లి, నవంబర్ 8 : మండలంలోని పలు గ్రామాల్లో కొందరు కట్టేల వ్యపారులు ఇష్టారాజ్యంగా చెట్లను నరకి లారీలు, ట్రాక్టర్లలో దుంగలు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. వీరి చర్యలతో పచ్చదనం కనుమరుగవుతున్నది. కేశంపేటతండా, గౌరిదేవీపల్లి, గుడిపల్లి, బండరావిపాకుల సమీపంలో వేప, చింతచెట్లను నరికి నాగర్‌కర్నూల్ ఇరత పట్టణాలకు తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

అమ్మ ఆదర్శ కమిటీల సమావేశం

గట్టు, నవంబర్ 8 : మండల స్థాయి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ల సమావేశాన్ని స్థానిక రైతువేదికలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీలు చేస్తున్న కార్యక్రమాలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. కార్యక్రమంలో ఏపీఎం సాంబశివుడు, ఎంపీఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ సాయికుమార్, సీఆర్‌పీఎఫ్ కోకన్వీనర్ మహేశ్వరమ్మ ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

రాజోళి, నవంబర్ 8 : ఒంటరితనం భరించలేక పురుగుల మందుతాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై జగదీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాన్‌దొడ్డి గ్రామానికి చెందిన బోయకృష్ణ (26) తన తల్లిదండ్రులు నాలుగేండ్ల కిందట అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఒంటరితనం భరించలేక గతంలో కూడా ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం పెద్దనాన్న కొడుకు అర్జున్‌తో ఫోన్‌చేసి తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న బావి సమీపంలో పురుగుల మందు తాగినట్లు సమాచారం ఇచ్చాడు. అర్జున్ ఘటనా స్థలానికి వెళ్లి చూడగా పురుగుల తాగి పడివుండగా కుటుంబ సభ్యులు కర్నూల్ దవాఖానకు తరలించారు. శుక్రవారం చికిత్స పొందుతూ కృష్ణ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.